www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 29 ఫిబ్రవరి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08



## చీణ్యా నాయక్ విగ్రహావిష్కరణలో ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



## రాబోయే ఐదేళ్లలో ప్రణాళికబద్ధంగా

# అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్ ఫిబ్రవరి 28(నినాదం న్యూస్ )**మున్సిపాలిటీ కార్యాలయం లో మున్సిపాలిటీ అభివృద్ధిపై వివిధ శాఖల అధికారులు కౌన్సిలర్లతో నాలుగు గంటల సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వారు మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మౌలిక సదుపాయాలు కల్పనకు ప్లాన్ వేశారు.గత పది సంవత్సరాల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీలో జనాభా పెరిగింది. దానికి తగ్గిన ప్రణాళికలు లేవన్నారు. వర్షం ఎక్కువగా వస్తే డ్రైన్,వాటర్ వర్షం నీరు ఏకమై పట్టణం జలమయం అవుతుంది అని అన్నారు.గత పాల కుల కాలంలో ప్లానింగ్ సరిగ్గా లేదన్నారు.రాబోయే కాలం లో 4- 5 లక్షల జనాభా ఇక్కడ నివసిస్తారు.దానిని దృష్టి లో పెట్టుకొని పెరిగే జనాబాకు అనుగుణంగా చౌటుప్పల్ అభివృద్ధికి ప్రణాళికలు వేయాలని అధికారు లకు సూచించారు.మిషన్ భగీరథ పైలాన్ కట్టింది ఇక్కడే కానీ ఇక్కడే మంచినీళ్లు రావట్లేదు. వాళ్ళు చేసిన తప్పులు ఒక్కొ



క్కటిగా బయటపడుతున్నాయి అన్నారు.దొంగ లేఔట్ లు చేశారు.ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా రాజీ పడేది లేదన్నారు.ఇక్కడ ఫార్మా ఇండస్ట్రీలతో ఆరోగ్యం పాడవు తుంది. పొల్యూషన్ వెధజల్లె ఇండస్ట్రీల వైపు నాయకులు పోవద్దు..వాళ్ళు ఇచ్చే డబ్బులకు ఆశపడొద్దు అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీని రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రవళికబద్ధంగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా అన్నారు.

## క్రిమిసంహారక మందు తాగిన వ్యక్తిని కాపాడిన బ్లూ కోల్ట్ పోలీసులు

బ్లూ కోల్ట్ పోలీసులను అభినందించిన ఎస్సై వంశీకృష్ణ



మిగతా 5లో

## పసుపు బోర్డు అంశంపై అనవసరమైనఅపోహలు వద్దు

### - ఎంపీ ధర్మపురి అరవింద్



**ఆర్మూర్: పీబ్రవరి 28( నినాదం న్యూస్):** ఆర్మూర్, పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,తో పాటు ఎంపీ పాల్గొని ఇలా అన్నారు కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతుందని ఎంపీ ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు. ఆ పార్టీ నేతలు పసుపు బోర్డు అంశంపై అనవసరమైన అపోహలు సృష్టిస్తున్నారన్నారు. సాక్షాత్తు ప్రధాని మోదీ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. త్వరలోనే జిల్లాలో పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటవుతుం దని ఆయన స్పష్టం చేశారు. ఆర్మూర్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో 66 చక్కెర కర్మాగారాలను తెరిపించిందని గుర్తుచేశారు. ఎన్డీఎస్ఎల్ను తెరిపించడంలో కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పటికైనా కలిసే పార్టీలని.. అందుకు ఆర్మూర్ ఓ ఉదాహరణ అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఒకరినొకరు తిట్టుకోవడం తప్ప యాక్షన్ మాత్రం లేదన్నారు. ఇందూరులో గురువారం జరిగే క్లస్టర్ విజయ సంకల్పయాత్ర ముగింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఏం

## అనుమతులు లేకున్నా

# ఆకాశం ఎత్తువరకు నిర్మాణాలు

- అధికారులే అవకాశం కల్పిస్తున్నారా ?
- ప్రభుత్వం మారిన పనులు ఆగడం లేదు ! వై?
- టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రమేయం ఉందా ?
- జిహెచ్ఎంసి నిబంధనలు పాటిస్తున్నారా...!
- టీఎస్ బిపాస్ లో పర్మిషన్ అప్లై చేయకుండానే అనుమతులు ఉన్నాయని బెదిరింపులు
- మున్సిపల్ కు వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నది ఎవరు ?
- నూతన కమిషనర్ సాబ్ దేకో...జర

**ఆర్మూర్, ఫిబ్రవరి 28( నినాదం న్యూస్):** ఆర్మూర్, మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్, ఆర్మూర్, కోటార్మూర్, మామిడిపల్లి, గ్రామాలను కలుపుకొని ఏర్పడిన ఆర్మూర్ పురపాలక సంఘం గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్న గ్రామాలను కలుపుకొని మున్సిపాలిటీగా ఏర్పాటు అయ్యింది అయితే గ్రామపంచాయతీలు ఇచ్చిన జి ప్లస్ వన్ పర్మిషన్లను పట్టుకుని జి ప్లస్ ఫోర్ ఫైవ్ నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే మున్సిపల్ చట్ట ప్రకారం అపార్ట్మెంట్లు జి ప్లస్ ఫోర్ ఫైవ్ నిర్మాణాలకు జిహెచ్ఎంసి అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి. అయితే మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి కొందరు పంచాయతీ పర్మిషన్లతోటే ఆకాశం ఎత్తుకు నిర్మాణాలు చేపడుతున్నారు.

2లో



## ప్రశాంతంగా

# ఇంటర్ పరీక్షలు



**జగిత్యాల, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):**నేటి నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా బుధవారం రోజున ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు 95.5 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7270 మందికి గాను 6945 మంది పరీక్షలు హాజరయ్యారని, 325 మంది ఆబ్సెంట్ అయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కాలేజీలలో కొత్త బస్టాండ్ వద్ద గల అల్ఫోర్స్, పాత బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి నారాయణ, తహశీల్దార్ రామ్ మోహన్ తదితరులు ఉన్నారు.

## చింత శ్రీనివాస్ రెడ్డి మరణం బాధాకరం



**కోదాడ, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** బీకోదాడ మండలం గుడి బండ వాసి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతా శ్రీనివాసరెడ్డి అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటని కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.బుధవారం గుడి బండ లోని వారి గృహంలో ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూమాటి వర ప్రసాద్ రెడ్డి,యం యస్ విద్యా సంస్థల సీఈవో యస్ యస్ రావు,జానకి రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన
# నూతన చైర్ పర్సన్



**జగిత్యాల, ఫిబ్రవరి 28**(నినాదం న్యూస్): జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన ఆడువాల జ్యోతి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చైర్ పర్సన్ ను కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## చైతన్య పాఠశాలలో సైన్స్ డే

**కార్యక్రమనికి మాజీ సర్పంచ్ అల్లం డాక్టర్ రమ నాగేశ్వరరావు**




**కేసముద్రం ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కేసముద్రం పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో సి.వి.రామన్ శానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టాడు.ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును (ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్ దినోత్సవంగా సందర్భంగా సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం రమ - నాగేశ్వరావు పాల్గొని,రిబ్బన్ కట్ చేసి, విద్యార్థులు చేసిన పరికరాలను సందర్శించి అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు బృందం డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావుకి సన్మానించారు... స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకున్నా ఆకాశం ఎత్తువరకు నిర్మాణాలు








- **అధికారులే అవకాశం కల్పిస్తున్నారా ?**
- **ప్రభుత్వం మారిన పనులు ఆగడం లేదు ! వై?**
- **టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రమేయం ఉందా ?**
- **జిహెచ్ఎంసి నిబంధనలు పాటిస్తున్నారా...!**
- **టీఎస్ బిపాస్ లో పర్మిషన్ అప్లై చేయకుండానే అనుమతులు ఉన్నాయని బెదిరింపులు**
- **మున్సిపల్ కు వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నది ఎవరు ?**
- **నూతన కమిషనర్ సాబ్ దేకో...జర**

**ఆర్మూర్, ఫిబ్రవరి 28( నినాదం న్యూస్):** ఆర్మూర్, మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్, ఆర్మూర్, కోటార్మూర్, మామిడిపల్లి, గ్రామాలను కలుపుకొని ఏర్పడిన ఆర్మూర్ పురపాలక సంఘం గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్న గ్రామాలను కలుపుకొని మున్సిపాలిటీగా ఏర్పాటు అయ్యింది అయితే గ్రామపంచాయతీలు ఇచ్చిన జి ప్లస్ వన్ పర్మిషన్లను పట్టుకుని జి ప్లస్ ఫోర్ ఫైవ్ నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే మున్సిపల్ చట్ట ప్రకారం అపార్ట్మెంట్లు జి ప్లస్ ఫోర్ ఫైవ్ నిర్మాణాలకు జిహెచ్ఎంసి



అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి. అయితే మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి కొందరు పంచాయతీ పర్మిషన్లతోటే ఆకాశం ఎత్తుకు నిర్మాణాలు చేపడుతున్నారు.

ఆర్మూర్ పెర్కిట్ కొటార్మూర్, మామిడిపల్లి లో ఎక్కడ నిర్మాణాలు జరిగిన ఇది మున్సిపల్ ఆధీనంలో కి వస్తాయి అయితే కొందరు. చట్టాన్ని ఉల్లంఘించి ఎలాంటి అనుమతులు లేకుండా ఆకాశం ఎత్తుకు నిర్మాణాలు భవంతులు నిర్మిస్తున్నారు. టీఎస్ బి పాస్ లో పర్మిషన్ అప్లై చేయకుండానే అనుమతులు ఉన్నాయని బెదిరిస్తున్నారు. మున్సిపాలిటీ కి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు. వీరికి అధికారులు ఎవరైనా అండ ఉన్నారా? ప్రభుత్వం మారిన పనులు ఆగడం లేదు జిహెచ్ఎంసి నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. మున్సిపల్ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. ఒక సామాన్యుడు ఇంటి నిర్మాణం కొరకు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగినా కానీ పర్మిషన్ ఇవ్వలేని అధికారులు అంత పెద్ద నిర్మాణాలు చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు. అని స్థానికులు విమర్శిస్తున్నారు.సామాన్యుడికి ఒక న్యాయం. ఇతరులకు ఇంకో న్యాయమా అని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఏదేమైనాప్పటికీ ఆకాశం ఎత్తు కడుతున్న అపార్ట్మెంట్ల దగ్గర ఎలాంటి నియమ నిబంధనలు పాటించడం లేదు ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్న పట్టించుకోవడం లేదు. కొన్ని అపార్ట్మెంట్లకు ఫైర్ స్టేషన్ అనుమతులు కూడా లేవు మరి వీరికి ఎలా సాధ్యం మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన వారిని గుర్తించి మున్సిపల్ కు ఆదాయం గండి కొడుతున్న వారిని గుర్తించి నోటీసులు ఇవ్వాలి అని అందరికీ ఒకే న్యాయం పాటించాలి అని స్థానికులు కోరుతున్నారు. కమిషనర్ సాబ్... జర దేకో..!

## చీన్యా నాయక్ విగ్రహావిష్కరణలో ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్





**కేసముద్రం, ఫిబ్రవరి 28, (నినాదం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలము చీన్య నాయక్ తండా క్రాస్ లో చీన్య నాయక్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత మరియు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోవద్దిరాజు కిషన్ రావు మగ్రి రంగారావు జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి మాజీసర్పంచ్ దార్ల రాంమూర్తి మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శోభన్, మరియు చీన్య నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం పాఠశాలలో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన






**అల్వాల్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని భాష్యం పాఠశాలలో సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి చేతుల మీదుగా 2021-22లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అవార్డు గ్రహిత శ్రీ దేవర మనోజ్ కన్న హాజరయ్యారు. విద్యార్థులు ప్రతిభనువినూత్నమైన ప్రాజెక్టులను చూసి అభినందించారు .ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మార్కండేయులు ,ప్రిన్సిపాల్ అమూల్య విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు .

# ఆటో బతుకులు సీరియల్ మొదటి ఎపిసోడ్ విడుదల

## టిజిపిఎ రాష్ట్ర అంబాల ప్రభాకర్ ప్రభు



**కరీంనగర్, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్ )** ఆటో బతుకులు మొదటి ఎపిసోడ్ సీరియల్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్ లో బుధవారం అంబాల ప్రభాకర్ ప్రభు టిజిపిఎ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై విడుదల చేయడం జరిగినది.ఎండి హుస్సేన్ ఆటో యూనియన్ అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిత్ర హీరో ఆటో రవి కుమార్ హాజరైనారు.ఆటో కార్మికుల జీవితాలను అద్దంలో చూపెట్టే సీరియల్ 100 ఎపిసోడ్లు ఉంటుందని, ప్రతి శనివారం మూడు సంవత్సరాలు సీరియల్ సైరన్ యూట్యూబ్ లో కొనసాగుతుందని ఆటో కార్మికులు అందరూ కూడ ఆదరించాలని అంబాల ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల జీవన విధానంపై తీసిన సీరియల్ అద్భుతంగా ఉందని ఈ సీరియల్ నటించిన హీరో రవికుమార్,స్క్రీన్ ప్లే దర్శకత్వం నగునూరు విజయ్ కుమార్ లను అభినందించారు.ఆటో డ్రైవర్లు ప్రతిరోజు నీతి నిజాయితీతో ప్రజలకు అందుబాటులో ఉంటూ రాత్రనక పగలనక ఆటోలను నడిపితే దినసరి కూలీ కూడ గిట్టుబాటు కావడంలేదని,ఆటోలపై తీసుకున్నటువంటి నెలసరి ఫైనాన్స్ లు కానీ,రోజు వారి చిట్టీలు గాని కట్టలేని పరిస్థితిలో దయనీయంగా ఉంటూ ఎందరో ఆటో డ్రైవర్ లు ఆత్మహత్య చేసుకున్న విషయం మన అందరికి తెలుసు,నూతనంగా ఏర్పడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం, కానీ ఉచిత బస్సులను ఏర్పాటు చేయడం వలన రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డు మీద పడి భార్య పిల్లలను సాదు కోలేని పరిస్థితులు దయనీయంగా ఉన్నా యని తెలుపుతూ,ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ మార్గము నూతన ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి,ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేనట్లయితే రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్లు అందరికి ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు. కరీంనగర్ టౌన్ ఆటో యూనియన్ అధ్యక్షులు రాజేందర్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర డైరెక్టర్ నగునూరి విజయకుమార్, టిజిపిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ చిత్ర నటి నటులు దార మధు, కాంపల్లి శ్రీనివాస్, మాతంగి శివకుమార్, అనుముల కళావతి,మాతంగి లక్ష్మణ్,కాశిపేట రాజయ్య, కన్నం లక్ష్మణ్, టిజిపిఎ రాష్ట్ర సెక్యూర్టీ పోర్స్ కన్వీనర్ డిఎస్ నందం, సెక్యూర్టి పోర్స్ సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపించడం అవసరం.

## మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్.



**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జమ్మికుంట పట్టణంలోని కేజీబీవీ పాఠశాల నందు నిల్ బట్టే సనాట అనే సందేశాత్మక చిత్రాన్ని పిల్లలకు ప్రదర్శించడం జరిగిందని ఎంఈఓ మెరుపు శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు కేజీబీవీలో ఈ సినిమాను ప్రదర్శించడం జరిగిందని పనిమనిషి పిల్లలు పని మనుషులుగా కాకుండా ఉన్నత చదువులు చదివి ఉన్నత అధికారులు కావచ్చు అని ఇతివృత్తంతో గొప్ప సందేశంతో కూడిన చిత్రాన్ని పిల్లలకు చూపించడం జరిగిందని ఆయన తెలిపారు. కూలి బిడ్డ కూలిగానే కాకుండా కలెక్టర్గా ఎలా అయ్యిందో ఈ చిత్రం ధర పిల్లలకు మంచి సందేశాన్ని అందించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు ఇది పరీక్ష సమ యమని ఈ సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాం తమైన వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని గొప్ప విజయాన్ని పొందవచ్చునని అనే అంశాలు కూడా ఈ చిత్రంలో ఉన్నాయని దీనిని పీపుల్స్ ఫర్ ఇండియా నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ నుండి జి అరవింద్ వైస్ ప్రెసిడెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ ఉపాధ్యాయులు 210 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల సారథి పొన్నంపై బండి సంజయ్ వ్యాఖ్యలు గర్హనీయం

- **బేషరతుగా పొన్నం ప్రభాకర్కు బండి సంజయ్ క్షమాపణ చెప్పాల్సిందే**
- **కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందె మేకల పర్శరాములు**



**కరీంనగర్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్ )** మంత్రి పొన్నం ప్రభాకర్ పై బండి సంజయ్ చేసిన అనుచిత వాక్యలపై కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందె మేకల పరశురాములు మండిపడ్డారు. బుధవారం పరశురాములు ఒక పత్రిక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ పై బండి సంజయ్ చేసిన వాఖ్యలు మహిళా లోకాన్నే కించపరిచేలా ఉన్నాయని, తల్లి ఎవరికైనా తల్లే నని, కుటుంబ సభ్యులని రాజకీయంగా వాడుకునే సంస్కృతి బిజెపి పార్టీ కే సొంతమని మండిపడ్డారు. కేవలం మత రాజకీయాలతో యువత ను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే బండి సంజయ్.. గంగులతో కుమ్మక్కై ఎన్నికల్లో వాటాలు పంచుకునే బండి సంజయ్ కి.. నిఖార్సయిన నేత పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే హక్కు లేదన్నారు.ఎంపీ గా కరీంనగర్ పార్ల మెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని ప్రశ్నించారు. రాబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి కి, బండి సంజయ్ కి సరైన గుణ పాఠం చెప్తారని, పదవి ఉన్న లేకున్న నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు పొన్నం ప్రభాకర్ని ఇంకోసారి పొన్నం ప్రభాకర్ గురుంచి అనుచిత వాఖ్యలు చేస్తే బాగుండదని హెచ్చరిం చారు. తక్షణమే బండి సంజయ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కు క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

# పొన్నం దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై పిర్యాదు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మ దాహనం చేసిన బిజెపి నాయకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు 8 మందిపై కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ తరఫున పిర్యాదు చేయగా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

# కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిని ఖండించిన డా. విజయ చందర్ రెడ్డి



**పరకాల ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్) :** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు హుస్నాబాద్ లో ప్రజాహిత యాత్ర పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని డాక్టర్ పెసర విజయ్ చందర్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ప్రభారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి గ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రజల్లో బిజెపి పార్టీకి మోడీకి పెరుగుతున్న ఆదరణను ముఖ్యంగా బండి సంజయ్ గారికి ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ కిరాయి గుండాలు మంత్రి పొన్నం ప్రభాకర్ యొక్క అనుచరులు అప్రజాస్వామికంగా చేసిన దాడిని ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి దాడులే పునరావృతం అయితే ప్రతి దాడులు తప్పవని కాంగ్రెస్ శ్రేణులకు ముఖ్యంగా పొన్నం ప్రభాకర్ అనుచరులను హెచ్చరించడం జరిగింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ గెలుపే లక్ష్యంగా ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త ప్రజా యాత్రలో పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించుకొని నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్, పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, ఆర్పి జయంత్ లాల్, పూర్ణాచారి, మేఘనాథ్, మార్త రాజభద్రయ్య,గురుజాల శ్రీరామ్,ముత్యాల శ్రీనివాస్,ఎర్రం రామన్న, కంది క్రాంతి కుమార్ , పగడాల రాజకుమార్, రాధారపు శివకుమార్ ముల్క ప్రసాద్, గాజుల నిరంజన్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మొదటి రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

## జమ్మికుంట మండలంలో 3 సెంటర్ల ఏర్పాటు




**జమ్మికుంట, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. జమ్మికుంట మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా మూడు కేంద్రాలలో 729 మంది విద్యార్థులకు గాను 648 విద్యార్థులు హాజరై పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు. 78 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేకపోయారని వారు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షల్లో 326 మంది ఒకేషనల్ విద్యార్థులు 403 మంది జనరల్ విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. మూడు సెంటర్లలో ఎక్కడ ఎలాంటి ఘటనలు నమోదు కాలేదని పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు ఆల్ ది బెస్ట్: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మల్కాజ్ గిరి నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని ,విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.

## నేర సమీక్ష సమావేశం



**కరీంనగర్, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్ )::** కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు బుధవారంనాడు నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ సంబంధించిన అధికారులు అందరూ ముఖ్యంగా నాలుగు విషయాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. వాటిల్లో బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు, నాన్ వెలబుల్ వారెంట్ల ఎగ్జిక్యూషన్, గత ఎన్నికల్లో నమోదైన కేసుల పురోగతి, సైబర్ నేరాల నియంత్రణపై పలు సూచనలు చేశారు. బాధితుల నుండి ఫిర్యాదులు అందిన వెంటనే త్వరితగతిన స్పందించాలన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకున్నారు. నాన్ బెయిలబుల్ వారింట్ ల అమలు నిరంతరం కొనసాగించాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజు, లక్ష్మినారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో పొన్నం దిష్టిబొమ్మ దహనం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దానం చేశారు. బుధవారం రోజు కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రజాహిత యాత్ర వంగర గ్రామంలో చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు బండి సంజయ్ పై కోడిగుడ్లతో దాడి చేశారు. ఈ దాడికి స్థానిక ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కారణమంటూ అయన దిష్టిబొమ్మను దగ్ధం చేసి కాంగ్రెస్ నినాదాలు చేశారు.

## ఆర్మూర్ ఆర్డీవో బదిలీ...



**ఆర్మూర్, ఫిబ్రవరి 28( నినాదం న్యూస్):** ఆర్మూర్ డివిజన్ రజస్వ ఆర్డీవో శ్రీఎకోవేల వినోద్ కుమార్, బదిలీ ఆర్మూర్ అసెంబ్లీ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారిగా ఆయన బాధ్యతలు చేపట్టి చురుకుగా పనిచేసి ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించారు. ఆయన ఇప్పుడు భూపాలపల్లి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లాండ్ ఆర్డర్, గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఆర్మూర్ ఆర్డీవో గా బురుగు రాజా గౌడ్, బోధన్ నుండి బదిలీపై రానున్నారు.

## సిరిసిల్ల రాజయ్యని కలిసిన బెజ్జం భరత్



**కేసముద్రం, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** తెలంగాణా రాష్ట ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య నీ కలీసి వీ.ఆర్.ఏ ఉధ్యోగులకు రావాల్సిన పెండింగ్ 5నెలల జీతాలు మరీయు ఇతర సమస్యల గురించీ తేలీయపరిచిన పూర్వపు విఆర్ఎ జేఏసి చైర్మన్ బెజ్జం భరత్ కుమార్ ఈ సందర్భంగా మీ సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని సిరిసిల్ల రాజయ్య తెలిపారు.

# అయోధ్యలో ఉన్న రాముడే దేవుడా?

- కొండగట్టులో, వేములవాడ రాజన్న ఆలయంలో ఉన్నది దేవుళ్లు కాదా
- కరీంనగర్ రైల్వే బ్రిడ్జి విషయంలో హైడ్రామా ఆడిన బిజెపి, బిఆర్ఎస్
- వెలిచాల రాజేందర్ రావు, కాంగ్రెస్ నేత



**కరీంనగర్, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్ )** కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్ రావు నేడు నగరంలోని మైత్రి హెూటల్ పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ యం.పి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పొన్నం వైఖరిని తీవ్రంగా ఖండించడంతో పాటు బండి సంజయ్ ని ఉద్దేశించి ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగింది. ఓటమి భయంతో నీకు మతి భ్రమించినట్టుంది. శ్రీరాముడు మీ ఒక్కరికే కాదు మాకూ, ఈ దేశ ప్రజలందరికీ దేవుడే. వారి పుట్టుక గురించి గానీ, అక్షింతల గురించి గానీ మంత్రి పొన్నం ప్రభాకర్ అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించి, దేవుని చాటున దిగజారుడు రాజకీయాలు చేస్తున్నావు. ఓటమి భయంతో, దుగ్ధతో అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నావు. ఇది కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు అత్యంత దురదృష్టకరం. శ్రీరాముడు తన తల్లినే కాకుండా పినతల్లులను కూడా ఎంతో గౌరవించేవారు. ఇంతకు నీవు నిజమైన శ్రీరాముని భక్తునివేనా? మంత్రి పొన్నం ప్రభాకర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం చూసి నిజమైన రామభక్తులు నిన్ను అసహ్యించుకుంటున్నారు. శ్రీరాముడు మర్యాద రామన్న. ఎవరినీ బాధపెట్టేలా పల్లెత్తు మాట అనలేదు. శ్రీరాముడి పేరు మీద ఓట్లు దండుకుందామనే ఏకైక ఆలోచన ఉన్న నీకు ఆయన మర్యాద లక్షణాల్లో ఒక్కటి కూడా ఎందుకు అబ్బలేదో నీ మనస్సాక్షిని ప్రశ్నించుకో. శ్రీరాముడు సత్యశీలి. నిత్యం అసత్యాలు వల్లించే నీవు ఆయన పేరుమీద ఓట్లు దండుకోవడం ఎంత పొరపాటో నీ మనస్సాక్షిని అడిగితే జవాబు వస్తుంది. శ్రీరాముడు సౌమ్యానికి, సామరస్యానికి ప్రతీక. నిత్యం పూనకం వచ్చేలా ప్రవర్తించే నీకు, శ్రీరాముడికి పోలికా? నిన్ను నీవు ప్రశ్నించుకో నీకే అవగతం అవుతుంది. అసలు నేను శ్రీరాముడి భక్తుడినేనా అని. నేను నీకు బస్తీమే సవాల్ విసురుతున్నాను.

నాకు కాంగ్రెస్ పార్టీ గనక అవకాశం ఇస్తే, నిన్ను మట్టి కరిపించి, కరీంనగర్ ను కోహినూర్ కరీంనగర్ గా చేయకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాను. పొన్నం ప్రభాకర్ తెలంగాణ పోరాట యోధుడు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర అమో ఘం. తెలంగాణ కోసం సొంత పార్టీని సైతం ధిక్కరించాడు. పార్లమెంటులో తెలంగాణ వ్యతిరేకుల పెప్పర్ స్ప్రే దాడిని సైతం ఎదుర్కొ న్నాడు. ఒక్కసారి కూడా ఇప్పటికీ జై తెలంగాణ అనని వ్యక్తివి నీవు. నీకు ఆయనకు నక్కకు నాగ లోకానికి ఉన్న తేడా ఉందన్నారు. ఈ సమావేశం లో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమ టిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహన్, నాయకులు అబ్దుల్ రెహమాన్, ముద్దం తిరుపతి గౌడ్, రామిడి రాజీ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహమ్మద్ అమెర్, జీడి. రమేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్రినిటీ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**చౌటుప్పల్ ఫిబ్రవరి 28( నినాదం న్యూస్):** సివి రామన్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ సైన్స్ విజ్ఞాన శాస్త్ర దినం సందర్భంగా త్రినిటి పాఠశాల యందు నిర్వహించిన అదునాతనమైన కృత్రిమ మేధస్సు ఆర్టిఫిషల్ ఇంట్రలిజెన్స్ (ఏఐ) జరిగిన సదస్సులో విద్యార్థి విద్యార్థినులు పాల్గొని వారు తయారు చేసిన ఆధునాతన పరికరాలను ప్రదర్శించి వచ్చిన అతిథులను అబ్బురపరిచారు. ఈ సదస్సు నందు ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వై. ప్రశాంత్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ హెడ్ అఫ్ ద డిపార్ట్మెంట్ కెమిస్ట్రీ మహాత్మా గాంధీ (యూనివర్సిటీ) విశ్వవిద్యాలయ వారు మాట్లాడుతూ విద్య సంస్థలలో ప్ర ప్రదముగా ఆర్టిఫిషల్ ఇంట్రలిజెన్స్ (ఏఐ)ని త్రినిటి విద్య సంస్థ ప్రవేశ పెట్టడాన్ని ఆనందంగా ఉన్నదని విద్యార్థి విద్యార్థునుల ప్రతిభ పాటాలు చూపిన తర్వాత వీరు తప్పకుండా పెద్దయి సివి రామన్‌గా తయారవుతారని అని దీవించారు. డైరెక్టర్ ప్రిన్సిపల్ డా,ఉజ్జిని మంజుల మాట్లాడుతూ,రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్దాంతం.. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని.. దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్దాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ



విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు. విద్యాలయంలో ఏటా ఒక్కో థీమ్‌తో జాతీయ సైన్స దినోత్సవం జరుపుకుంటాము. ఈఏడాది కూడ విద్యార్థులు మిమ్స్ ప్రదర్శన ద్వారా సేవ్ వాటర్ సేవ్ వరల్డ్ అనే మెసేజ్ ను తెలియజేసారు. విద్యార్థునులు ప్రదర్శించిన పరికరాలను ఎనుగుల వెంకటరెడ్డి ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త డా,యానాల ప్రభాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాంధీ గ్లోబల్ విద్యాసంస్థ చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్, ప్రిన్సిపాల్ డా. ఉజ్జిని మంజుల పాల్గొని విద్యాసంస్థలోని విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మెమొంటో శాల్వాలతో సత్కరించారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

### 100 గ్రాముల గంజాయి పట్టివేత

**కోదాడ, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):** గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న సంఘటన కోదాడ మండల పరిధిలోని చిమ్మిర్యాల క్రాస్ రోడ్ లో బుధవారం చోటు చేసుకుంది. విష్ణ సాయి అనే ఇద్దరు వ్యక్తులు ఆంధ్రా నుంచి అక్రమంగా గంజాయి తీసుకొస్తున్న వ్యక్తులను పోలీసులు సాధారణ తనకి చేస్తున్న క్రమంలో ఆటోలో వస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారిని విచారించగా వారి వద్ద 100 గ్రాములు గంజాయిని ఎస్సై అనిల్ రెడ్డి పట్టుబడి చేసి కేసు నమోదు చేయగా, సీఐ జి.రజిత రెడ్డి తదుపరి పరిశోధన చేసి నిందితులను రిమాండ్ కు పంపి నట్లు తెలిపారు.

## నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** మిర్యాలగూడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసిం దన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 6గ్యారంటీ పథకాలను కచ్చితంగా రానున్న రోజుల్లో అమలు చేస్తామన్నారు. కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు పొదిల శ్రీనివాస్ తమ్మడ బోయిన అర్జున్, ఎంపీపీలు నందినిరవితేజ, సునీత కృపయ్య, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి గంధం రామకృష్ణ కొమ్మ నాగలక్ష్మి పందిరి అనిత గుంజా



శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్, ఎంపీ టీసీలు బెజ్జం సాయి,జగ్గారెడ్డి చలపతిరావు, కిరణ్, అంజిరెడ్డి ,శంకర్ రెడ్డి మెడ సురేందర్ రెడ్డి యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు అజహారుద్దీన్, ఉపాధ్య క్షులు సిద్దు నాయక్, బీసీ సంఘం రాష్ట్ర నాయ కులు పోలగాని వెంకటేష్ గౌడ్, బుసిరెడ్డి వెంకటరెడ్డి, వార్డు ఇన్చార్జులు కోడిరెక్క ఇంద్ర కుమార్ మేకల శ్రీనివాస్, వెంకట కృష్ణ ,యాదయ్య గౌడ్ బలరామ కృష్ణ గౌడ్ అబ్దుల్లా నాగిరెడ్డి గోవర్ధన చారి,అమృతారెడ్డి, శ్రీనివాస్ ,ఉబ్బపల్లి కాశయ్య హాలీం చక్రి కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీ సుకుంటామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు.ఈ మేరకు
సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ వచ్చిన సిపికి సీఐ జగదీష్ మొక్కను అందించి ఆహ్వాన పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప రిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డు రూమ్ పోలీస్ కంట్రోల్ రూమ్ లతో పాటు రికార్డ్ లు ప రిశీలించారు. అనంతరం సిబ్బంది తో సీపీ మాట్లాడారు.రామగుండం పోలీస్ కమిషనర్ గా చా ర్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా సుల్తానా బాద్ పోలీస్ స్టేషన్ విసిట్ చేయడం జరిగిందన్నారు.పోలీస్ నేరాలు అదుపు చేసేందుకు పో లీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని సు ల్తానాబాద్ మండలానికి చెందిన రామారావు దాదాపు 60 చోరీ కేసులలో ఉన్నారని ఆదిలాబాద్ నుండి మొదలుకొని హైదరాబాద్ వరకు అనేక నేరాలకు పాల్పపడ్డాడని నేరాలు చేయడం జైలుకు వెళ్లిరావడం తిరిగి నేరాలు చేయడం ఇదే పనిగా వ్యవహరిస్తున్నాడని ఇకముందు నేరాలకు పాల్పడకుండా రామారావుకు ప్రత్యేక చికి త్సను నిర్వహించి మార్చే ప్రయత్నం చేపడుతా మని పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడి యట్ పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏ ర్పాటు చేశామని, ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్ష కేం ద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని,ఈబందోబస్త్ పరీక్షలుపూర్తి వరకు ఉం టుందని,విద్యార్థులు కూడా పరీక్షలు పూర్తి అ య్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడ కుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు.రాబోయే ఎన్నికలలో కూ డా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వి నియోగించుకోవాలని సూచించారు.

షటిల్ కోర్ట్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్, మినీ జిమ్ ను ప్రారంభించిన సిపి...

స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీస్ పిల్లలు, క్రీడాకా రుల ప్రాక్టీస్ కోసం సిఐ కర్ర జగదీష్ ఏర్పాటు చే సిన మినీ జిమ్ము, షటిల్ కోర్ట్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ తో పాటు బార్ జిమ్ము పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోదా వరిఖని ఏ సి పి మడత రమేష్, సిఐ కర్ర జగదీష్,ఎస్ఐ వినీత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు ఇనుమడింపచేసుకోవాలి

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందేలా బోధనలు చేయాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సిఓఈ),బెల్లంపల్లి ప్రిన్సిపల్ ఐనాల సైదులు ఉపాధ్యాయులను కోరారు.నేషనల్ సైన్స్ డే సందర్భంగా బెల్లంపల్లి సిఓఈ లో బుధవారం జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ముందుగా సర్ చంద్ర శేఖర్ వెంకట్రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు భారతదేశానికి ఇప్పటివరకు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన



ఏకైక శాస్త్రవేత్త సివి రామన్ సైన్స్ లో చేసిన ప్రయోగాలు చిరస్మరణీయం అన్నారు.నేటి సమాజానికి శాస్త్రీయ దృక్పథం ఉన్న వ్యక్తుల అవసరం చాలా ఉందన్నారు.అందవిశ్వాసాలతో ఉన్న సమాజాన్ని వెలుగులోకి తీసుకుపోవడానికి ఉపాధ్యాయుల అవసరం చాలా ఉందన్నారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు తరగతి గదిని ఆయుధంగా మలుచుకొని సమాజాన్ని మరింత ఉన్నతీకరించాలని అన్నారు.అందుకు తరగతి గది నుండే విధ్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు చేసేలా ప్రేరేపించాలని సూచించారు. బయాలజీ,భౌతిక శాస్త్రం,రసాయన శాస్త్ర విభాగాల్లో ఉత్తమ సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అదేవిధంగా సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన వ్యక్తిత్వ,క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ కోట రాజ్ కుమార్,జెవిపి పొన్నం శ్రీనివాస్,సైన్స్ విభాగం అధ్యక్షులు పొన్నాల రాజ్ కుమార్ ,కాసర్ల రాజేందర్,యండి. కౌసర్, రంగంశెట్టి శ్యామల,యాసాని హారిక, సింగారావు స్రవంతి, ఉపాధ్యాయులు పిన్నింటి కిరణ్,చందా లక్ష్మీ నారాయణ, ఆకినేపల్లి రాజేష్,కట్ల రవీందర్, ముద్దసాని శోభ,యండి రఫీ,అనుముల అనిరుద్ పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**పాలేరు ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):**
నేలకొండపల్లి మండలంలోని చెరువు మాదారం చెరువు "ఈడు" పోయిందని తెలిసి రాత్రి 10-11 గంటల సమ యంలో చేపల వేటకు వెళ్లిన చెరువు మాదారం గ్రామానికి చెందిన దాసరి శివ(23) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.చేపల వేటకు వెళ్లిన శివని చెరువు యాజమాన్యం వారే కొట్టి గాయపరిచి హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు బంధువులు ఆరోపి స్తున్నారు. మృతుడి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.మృతుడి తలపై బలమైన గాయం కనిపిస్తుంది. పోసు ్టమార్టం అనంతరం రిపోర్ట్ వస్తుందని పోలీసులు విచారణ చేసి కేసు నమోదు



చేస్తామన్నారు.నేలకొండపల్లి మండలం చెరువు మాధారం గ్రామానికి చెందిన దాసరి శివ చెరువుమాధారం చెరువులో చేపలు వేటక వెళ్లి చనిపోయిన ఘటనలో ప్రభుత్వం శివ కుటుంబానికి న్యాయం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. దాసరి శివ కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దాసరి శివ కి న్యాయం చేయకపోతే ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

## గ్రామాలలో పరిశుభ్రతపై దృష్టి సారించండి
### -జిల్లా పంచాయతీ అధికారి లత

**రామగిరి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
గ్రామాలలో పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి డీపీఓ ఆర్.ఎస్.లత అన్నారు. బుధవారం రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీలో ఆమె పర్యటించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనంను పరిశీలించారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు. ఈమె వెంట మంథని డీ.ఎల్.పీ.ఓ అటుకాపురం శంకర్, సెక్రటరీ పూరెల్లి ఆకాష్ పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల కోసం ఎంపిక పోటీలు!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి (నినాదం న్యూస్):**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ముడు క్రీడా పాఠశాలలు హైదరాబాద్ లోని బోయిన్ పల్లి లోని వాటర్ స్పోర్ట్స్ అకాడమీ, క్రీడా పాఠశాలలు నైపుణ్యం గల గిరిజన విద్యార్థి విద్యార్థులకు ఆసిఫాబాద్లోని ఆదర్శ గిరిజన బాలికల క్రీడా పాఠశాల మైదానంలో మార్చి 5న ఆసిఫాబాద్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు, జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు బార్కుతే, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కుష్బూ గుప్తా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవిలు తెలిపారు. ఈ క్రీడా పాఠశాలలో ఎంపికకు వచ్చేవారు ఈ విద్యా సంవత్సరంలో ఆసిఫాబాద్ జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా నాలుగో తరగతి చదువుతూ, 01-09-2013నుండి 01-09-2015 మధ్యన జన్మించిన గిరిజన విద్యార్థి విద్యార్థులు అర్హులని తెలిపారు.అలాగే ఆసిఫాబాద్ పట్టణం లోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాల 5వ,6వ,08వ తరగతిలోనీ బ్యాక్ లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం 5,6,8వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థనీలు అర్హులు.ఎంపిక పోటీలకు వచ్చే వారు పాఠశాల బోనాఫైడ్ ,ఎలిజబులిటి ఫామ్,అదర్ కార్డ్ జీరాక్స్ లను వెంట తీసుకొని రావాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం జిల్లా క్రీడల అధికారి బండ మినరెడ్డి నీ సంప్రదించాలని సూచించారు.

## టీయుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

**సిర్పూర్, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):**
సిర్పూర్ నియోజకవర్గం లోని దహేగాం మండల కేంద్రంలో బుధవారం టి యు టి ఎఫ్ మండల కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా ఎల్ నారాయణ అధ్యక్షులుగా కే. జయేందర్, ఉపాధ్యక్షులుగా ఆర్. శివకుమార్, కే. శారద, ప్రధాన కార్యదర్శిగా బీ మహేష్ సంయుక్త కార్యదర్శులుగా ఎం. సదానందం, టి. సాహితీ, ఆర్థిక కార్యదర్శిగా డి. తులసి రామ్, కార్యదర్శులుగా కే. వంశీ, పీ. శ్రీనివాస్, డి. రాజేష్, కే.ఇందిరా, ఏ. సంతోష్, పి. ప్రవీణ్, సిహెచ్. సాయి తేజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షుడు శాంతి కుమార్, ఎన్నికల అధికారిగా కే.పోచయ్య వ్యవహరించారు.

## పొన్నం దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై పిర్యాదు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మ దాహనం చేసిన బిజెపి నాయకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు 8 మందిపై కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ తరపున పిర్యాదు చేయగా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు.

## సైన్స్ తోనే మానవ ప్రగతి
### -ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్

**కేసముద్రం ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
28 2,23 బుధవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలువల యందు జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించడం జరిగింది. తదుపరి పాఠశాలలో ఫైన్స్ కు సంబంధించిన విషయాలతో రంగవల్లి కార్యక్రమం, ప్రయోగాల ప్రదర్శన కార్యక్రమం, డ్రాయింగ్ పోటీలు, క్విజ్ కార్యక్రమం, ఉపన్యాస పోటీలు మరియు వ్యాసరచన నిర్వహించడం జరిగింది. అటు జరిగిన సమావేశానికి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించి మాట్లాడుతూ మానవ ప్రగతికి మానవ సుఖమయ జీవితానికి ఫైన్ ఎంతగానో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు తమ జీవితాలను త్యాగం చేసి ఆవిష్కరణ చేయడం వలన మానవ జీవితం ఆనందమయంగా తయారైందని, సైన్స్ అభివృద్ధితోపాటు వినాశకారి కూడా, విద్యార్థులు రెండింటి మధ్య తేడా తెలుసుకొని అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది.

# పివీని అవమానించిన పార్టీ కాంగ్రెస్





**భీమదేవరపల్లి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా కరీంనగర్ ఎంపీ బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ప్రజాహిత యాత్ర కొనసాగుతుంది. మొదటిరోజు కోహెడ మండలంలో బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలుపగా కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకుల మధ్య నిరసనలు తీవ్ర రూపం దాల్చి దాడులు జరిగాయి. అనంతరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుల సైతం చేశారు. రెండో రోజు హుస్నాబాద్ మండలంలో, అలాగే భీమాదేవరపల్లి మండలంలో కూడా యాత్ర కొనసాగింది. మంగళవారం యాత్ర అనంతరం కొత్తకొండలోని హరిత హెూటల్ లో బస చేసి రాత్రి ఇక్కడే ఉన్నారు.బుధవారం ఉదయం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించుకుని తన ప్రజాహిత యాత్రను మూడవ రోజు కొనసాగించారు. కొత్తకొండ ముస్తఫాపూర్, గట్ల నర్సింగాపూర్, గ్రామాల మీదుగా భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు గ్రామమైన వంగరకు చేరుకున్నారు. వంగర గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పీవీ నరసింహారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటిస్తే కాంగ్రెస్ పార్టీ కనీసం సంతోషం వ్యక్తం చేయక పోవడం ఏంటని కాంగ్రెస్ పార్టీ పివికి సరైన గౌరవం ఇవ్వలేదని అన్నారు. ఆయన మరణిస్తే ఢిల్లీలో అంత్యక్రియలు చేయకుండా పివి ఆత్మను ఆయన కుటుంబ సభ్యులను అడుగడుగున అవమానించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.పీవీ నే కాకుండా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కూడా కాంగ్రెస్ పార్టీ అవమానించిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కూడా పీవీ నరసింహారావును ఎన్నికల సందర్భంగా వాడుకున్నారే తప్ప వారి కుటుంబానికి సరైన ఆదరణ గాని వారి గ్రామంలో హామీ ఇచ్చిన పనులుగాని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

# కేసముద్రంలో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే

**కేసముద్రం ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కేసముద్రం స్టేషన్ మార్కెట్ రోడ్ లో కేసముద్రం టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే సందర్భంగా బుధవారం సంఘం జెండాను అసోసియేషన్ అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాయబారపు సురేందర్ లు ఎగుర వేశారు. కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హెూవే కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న తమకు రెడీమేడ్ దుస్తుల రూపంలో ఉపాధి కోల్పోతున్నామని అన్నారు. టైలర్ ల సంక్షేమం కోసం



రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారిగా గట్ల బిక్షపతి, సీనియర్ నాయకులు కీర్తి వీరస్వామి, కొత్తకొండ యాదగిరి, రామగిరి శ్రీనివాస్, రాయబారపు హరికృష్ణ, ఆడప రాజు, కీర్తిసమ్మయ్య, కుసుమ సాంబమూర్తి, ఎండీ.పాషా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి లెటర్ అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి పిబ్రవరి 28 నిదాం న్యూస్):** హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కడారిగూడెం (కట్రాల) గ్రామానికి చెందిన పి వెంకట్ రెడ్డి తండ్రి పి దయాకర్ రెడ్డి ఆనారోగ్య అవసరాల కోసం1,50, 000రూపాయల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి (%ూాజ%) లెటర్ ని వారి కుటుంబ సభ్యులకు



అందజేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్ర మంలో బాధితులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విప్ ధిక్కరించిన కౌన్సిల్ సభ్యులను తొలగించాలి

**జగిత్యాల, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):**విప్ ధిక్కరించిన కౌన్సిల్ సభ్యులను తొలగించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కలిశారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక కొరకు జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 29 మందికి పార్టీ ఆదేశం



ప్రకారంగా బిఆర్ఎస్ పార్టీ సూచించిన అభ్యర్థికి ఓటు వేయాలని తెలుపుతూ బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లకు పార్టీ విప్ జారీ చేయడం జరిగిం దని తెలిపారు. ఎన్నిక సం దర్భంగా రిటర్నింగ్ అది కారి కౌన్సిలర్ అందరికీ విప్ విషయాన్ని తెలియ జేస్తూ,విప్ దిక్కరించిన కౌన్సిలర్ పదవి కోల్పోతారని కూడా తెలిపినట్లు వెల్లడించారు. విప్ ధిక్కరించిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అందరిని తొలగిస్తూ అనర్హత కలిగిన కౌన్సిలర్ ల ద్వారా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ఎన్నికను రద్దు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## కుటుంబ కలహాలతో వాగులో పడి వ్యక్తి మృతి

**పరకాల ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్) :** కంటత్మకూరు వాగులో ఒక వ్యక్తి మృతదేహం లభ్యం. వివరాల్లోకి వెళితే నడికుడ మండలం కంటత్మ కూరు గ్రామానికి చెందిన మేడిపల్లి రాజ శ్రీనివాస్ వయస్సు 50 కుటుం బ కలహాలతో గొడవ జరిగి సోమవారం ఇంటి వద్ద నుండి వెళ్లిన రాజ శ్రీనివాస్ రెండు రోజులుగా గ్రామంలో కనపడకుండా వెళ్లిపో యాడని గ్రామస్తులు వెల్లడించారు . వారికి భార్య ఇద్దరు కుమారులు



కలరు తండ్రి ఆచూకీ కోసం రెండు రోజులుగా కుమారులు గాలిస్తుండగా గ్రామ శివారులోని వాగులో మృతదేహం లభ్యమయింది. . సమాచారం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్. వాగులో చనిపోయిన రాజా శ్రీనివాస్ మృత దేహాన్ని శవ పంచానామా నిర్వహించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ అశోక్ తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పరకాల పోస్టుమార్టం తరలించడం జరిగింది.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం ఏసిపి కిషోర్ కుమార్



**పరకాల ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్) :** పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కిషోర్ కుమార్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందిన కానిస్టేబుల్ లింగయ్య కుటుంబానికి వారి స్వగృహం నందు కుటుంబ సభ్యులకు ఏసీపీ కిషోర్ కుమార్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు మీ కుటుంబానికి పోలీస్ అధికారులు అండగా ఉంటారని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పారు. ..

## మార్కెట్ సూపర్వైజర్ రాజేందర్ కు ఘన సన్మానం



**కేసముద్రం ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ ఇటీవల పదోన్నతి పై వరంగల్ బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బుధవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు రాజేందర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ రాజేందర్ కేసముద్రం వ్యవసాయం మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు మల్లేశం, రాజా, అమరలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రిన్సి జీవితానికి భరోసాగా ఉంటా : ఎంపి

### ఎంపి మాలోత్ కవిత



**కేసముద్రం ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
హిమోఫిలియా వ్యాధితో బాధపడుతున్న కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన బత్తుల నరేష్ కూతురు ప్రిన్సి కి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపి కవిత ,హీమోపిలియా స్పెషలిస్ట్ డాక్టర్ రమణ గారిని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం ప్రిన్సి అనుకోకుండా వాంతులు కావడంతో వెంటనే మహబూబాబాద్ లోని ప్రైవేట్ చిల్డ్రన్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ విషయము సీరియస్ గా ఉందని చెప్పగా వరంగల్ లోని చిల్డ్రన్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగా ఉందని చెప్పగా అక్కడ నుండి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని లిటిల్ స్టార్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా అక్కడ ప్రస్తుతం హీమోఫిలయా వ్యాధితో ఇబ్బంది పడుతుందని డాక్టర్లు నిర్ధారించారు. తద్వారా పాపకి రోజుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవసరం పడుతుందని వాట్సాప్ మీడియా ద్వారా మరియు గ్రామంలోని పలువురు ద్వారా విషయం తెలుసుకున్న మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు కవిత ప్రిన్సి దగ్గరికి వెళ్లి వారి తండ్రి నరేష్ తో మాట్లాడి ప్రిన్సి కి ఎటువంటి ఆపద కలగకుండా నేను దగ్గరుండి చూసుకుంటానని ఆమె కు అవసరపడు తక్షణ ఖర్చులకోసం 20000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అంతేకాకుండా డాక్టర్ రమణ గారితో మాట్లాడి ఎటువంటి ప్రాణాపాయ స్థితి కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .ఇంకా మెరుగైన సౌకర్యం కోసం ఎంపి కవిత తన పిఎ ను అక్కడే ఉంచి నీలోఫర్ ఆసుపత్రి కి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా ఆపదలో వచ్చిన కవితమ్మకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని పెన్సి తండ్రి నరేష్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతా భావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా అర్పనపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసి మాకు ఎల్లప్పుడూ మాకిలాగే అండగా ఉండాలని కోరారు.

# చైతన్య హైస్కూల్‌లో ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన

### -ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లు
### - నర్సిరెడ్డి జయంతి



**మిర్యాలగూడ ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల చైతన్య హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థిని, విద్యార్థులు తొలి నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఆవిష్కరించిన సివి రామన్ ఎఫెక్ట్ ను జాతీయ సైన్స్ డే గా ఫిబ్రవరి 28నపురస్కరించుకొని చైతన్య హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులు “సైన్స్ ఎగ్జిబిట్ల”ను తయారు చేసుకొని బుధవారం ప్రదర్శించారు. పాఠశాల చిన్నారులు సైన్స్, టెక్నాలజీ వివిధ అంశాలపై రూపొందించిన సైన్స్ ఎగ్జిబిట్లను కాలనీవాసులు విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించి విద్యార్థులకు అభినందించారు. పలువురిని ఆకట్టుకునే విధంగా విద్యార్థులు సైన్స్ ప్రయోగాలను తయారు చేసుకొని రావడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రెడబోతు నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థుల యొక్క ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి విద్యార్థులు కు సైన్స్ పట్ల అభిరుచిని కలగజేయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు వారికి ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. సైన్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థులలో ఉత్సాహాన్ని ఇవ్వడమే గాక భవిష్యత్తులో ఒక సైంటిస్ట్ గా ఎదగడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ రెడబోతు జయంతి మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులలో మంచి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు కరస్పాండెంట్ నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ జయంతిలు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వెంకటచారి, రాము, లతీఫ్, హరిప్రసాద్, వాణి, వెంకటేశ్వర్లు, సబితా, ధనలక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికి వెళితే ఐదుగురు కూలీల ఊపిరి పోయింది

### -ం - సూర్యాపేట జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
### -మిరపకాయ కూలీల ఆటోను ఢీకొట్టిన బస్సు...
### -ఆటోలో ప్రయాణిస్తున్న 5 గురు కూలీలు మృతి... 07 మందికి తీవ్ర గాయాలు...
### -మృతి చెందిన వారంతా వృద్ధులే
### -రామసముద్రం , రెపాలలో మిన్నంటిన రోదనలు



**కోదాడ, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):**
దేవుడా ఎంత పని చేశావయ్యా...! పొట్టకూటి కోసం పొద్దున్నే సద్ది కట్టుకొని కులికి వెళుతున్న వారినీ ఎందుకంత నిర్దయగా కబళించావు. మేము ఏం పాపం చేశావయ్యా ఇంత విషాదాన్ని మా కుటుంబాలకు ఎందుకు మిగిల్చావు అంటు సూర్యాపేట మోతే జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మునగాల మండలం రామసముద్రం (విజయ రాఘవపురం), రేపాల గ్రామానికి చెందిన క్షతగాత్రుల బాధ్యత కుటుంబాల ఆరోదనలు పలువురుని కంటతడి పెట్టించాయి. సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మునగాల మండలం విజయ రాఘవపురం, (రామసముద్రం) రేపాలకు చెందిన 12 మంది కూలీలు మోతె మండలం హుస్సేనాబాద్-బురకచర్ల గ్రామాల వద్ద మిర్చి పనులకు బయలుదేరారు. కూలీలు ప్రయాణిస్తున్న ఆటో మోతె వద్ద పైవంతెనను కిందికి దిగుతున్న క్రమంలో అటు నుంచి వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 5గురు కూలీలు మృతి చెందారు. రామసముద్రం గ్రామానికి చెందిన కందుల నాగమ్మ(50) చెవుల నారాయణమ్మ (50), రేపాల గ్రామానికి చెందిన పోకల అనసూయమ్మ (50), అక్కడికక్కడే మృతిచెందగా, సౌభాగ్యమ్మ ( 60)అనే మహిళ , కందుల గురవయ్య(60) అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో 07మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు... 07 మందిలో ఒకరికి సీరియస్ ఉండటంతో హైదరాబాద్ తరలించారు. సంఘటన స్థలానికి మోతే ఎస్సై యాదవేంద్ర రెడ్డి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్



**కేసముద్రం ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):**
అంతర్గత రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అ పార్టీ మండల అధ్యక్షులు కురేల్లి సతీష్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్ద తండ(చిన్నముప్పారం) లో ఎమ్మెల్యే డాక్టర్ మురళి మంజూరు చేసిన ఈ జి ఎస్ నిధులతో సిస్ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఎంపిటిసి కదిరే జగన్ గౌడ్ తో కలసి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ హయాంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి పెద్దపెట్ట వేస్తున్నట్లు తెలిపారు. తండాల గ్రామాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పక్కా ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామం ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచి రాజు నాయక్, సీనియర్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి పోతుల సంపత్, నాయకులు కామినేని సురేష్ బానోత్ బాలు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

### -కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్)**
మండలం జాతీయ రహదారిపై ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన సంఘటనలో ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా ఎస్.పి. రాహుల్ హేగ్డే తో కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జరిగిన ప్రమాదంలో నలుగురు చనిపోగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు పంపించామని మరో ఆరుగురికి ఏరియా ఆస్పత్రి నందు చికిత్స పొందుతున్నారని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవాలందలని అందుతున్న వైద్య సేవలు, వివరాలను అడిగి తెలుసుకున్నారు

### ఐటీ రంగ ఔత్సాహికుల కొరకు రోబోకలాం టెక్నాలజీస్

## సంస్థ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగకరం

### -డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్):**
మిర్యాలగూడ పట్టణ యువతి యువకులు మరియు ఐటీ రంగ ఔత్సాహికుల కొరకు రోబోకలాం టెక్నాలజీస్ సంస్థ రూపొందించిన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని డి ఎస్ పి రాజశేఖర్ రాజు అన్నారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాబ్ ఓరియంటెడ్ ట్రైనింగ్ ను సామరిటన్స్ స్టాండ్ అప్ అర్గనైజేషన్ ఆందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ సాజీద్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ లో వెబ్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్ మరియు సోషల్ మీడియా మేనేజ్మెంట్ పై శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నగర యువత స్కిల్స్ ని డెవలప్ చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. 45 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ లో ఏదైన డిగ్రీ పాస్ / ఫెయిల్ అయిన విద్యార్థులు, జాబ్స్ కోసం ప్రయత్నిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించడానికి bit.ly/ digitalMLG నందు క్లిక్ చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం





## -పెద్దపల్లిలో ఆపరేషన్ గరుడ రామగుండం సిపి ఎం శ్రీనివాసులు ఐపీఎస్

**పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (నినాదం న్యూస్):** పెద్దపల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారుల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపీఎస్ తెలియజేశారు. బుధవారం పెద్దపల్లి ఏసీపీ ఆఫీస్, సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ ను కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ మరియు కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి రికార్డులను, సిసి కెమెరాల పనితీరు ను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు పై, జిల్లా కేంద్రంతోపాటు గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్‌లు 24 గంటలపాటు పని చేస్తాయన్నారు. పెట్రోలింగ్ ముమ్మరం నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ గరుడ అసాంఘీక శక్తుల నిర్మూలనకు పెద్దపల్లిలో ప్రయోగాత్మకంగా ఆపరేషన్ గరుడ మొదలు పెడతామని కమిషనర్ శ్రీనివాసులు తెలియజేశారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంతోపాటు శివారు ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా ఉండెదుకు ఆపరేషన్ గరుడ పేరిట డ్రోన్‌లతో పెట్రోలింగ్ నిర్వహించి ప్రత్యేక నిఘా ప్రారంభిస్తామన్నారు. పెద్దపల్లిలో విజయవంతమైతే కమిషనరేట్ వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి రమేష్, సీఐ కృష్ణ, ఎస్ఐ లు లక్ష్మణ్‌రావు, మల్లేష్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి



**రామగిరి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ వాస్తవస్తావాలపై రూపొందించిన కరపత్రాన్ని సిరిసిల్లలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... ఎంపీ ఎన్నికల్లో ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్ ను కూల్చే కుట్ర పన్నుతోందని ఆరోపించారు. మెడిగడ్డ లో కుంగిన మూడు పిల్లర్లను తొలగించి మరమ్మత్తులు చేసి ప్రాజెక్ట్ ను పునరుద్దరణ చేపట్టాల్సిన ప్రభుత్వం అసత్య ఆరోపణలతో బీఆరెస్ ను బదనామ్ చేసే కుట్ర పన్నుతోం దాన్నారు. ప్రపంచంలోనే నంబర్ వన్ ప్రాజెక్ట్ గా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఏర్పడిన చిన్న చిన్న సాంకేతిక లోపాలను భూతద్దాంలో చూపిస్తూ ప్రాజెక్ట్ ప్రతిష్టను మంటగలుపుతోందని విమర్శించారు. ఓట్ల కోసం రైతుల నోట్లో మట్టిగొట్టే పనులు మానుకోవాలని హెచ్చరిం చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై నిజాని జాలను ప్రజలకు వివరించేందుకు మార్చి ఒకటిన చలో కాళేశ్వరం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మంథని బీఆరెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పెద్దపల్లి జిల్లాపరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై వాస్తావస్తా వాలను వివరిస్తూ రూపొందించిన ఈ కరపత్రాన్ని చదివితే పూర్తిగా అవగతమవుతుందని తెలిపారు. పార్టీ శ్రేణులు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ సాగిస్తున్న కుట్రలను ప్రజలకు కూలంకషంగా వివరించి తిప్పికొ ట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లాపరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ - రాఘవరెడ్డి, సిరిసిల్లా జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆరెస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆరెస్ రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, టౌన్ ప్రెసిడెంట్ కాపురవేన భాస్కర్, కాట అనిల్ తదితరులు ఉన్నారు.

# పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం




**రామగిరి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు హిల్-ఫోర్ట్ హై స్కూల్ లు సంయుక్తంగా స్థానిక కల్వచర్ల లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా కల్వచర్ల తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ-వెంకటరమణరెడ్డి, పెద్దపల్లి జిల్లా టి ఆర్ ఎస్ ఎం ఎ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రామగుండం మండల ట్రస్మా అధ్యక్షులు సమ్మారావు, పెద్దపల్లి ట్రస్మా జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో 9వ, 10వ విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వచ్చి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించ వలసిన మెళకువలను వివరించి, ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, మీ తల్లదండ్రులకు, మీ ఉపాధ్యాయులకు, మీరు చదివే పాఠశాల కి మంచి పేరు తీసుకువచ్చి, మీరు మీ జీవితంలో ఎన్నో ఉన్నత శిఖ రాలు అధిరోహించాలని కోరారు. పా ఠశాల ప్రధానోపాధ్యాయుడు బర్ల. శ్రీని వాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కు మార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యా యి ని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోదావరిఖని వన్ టౌన్ సిఐగా ఇంద్రసేనారెడ్డి..!!!



**గోదావరిఖని ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్టిలో ఉంచుకొని మూడు సంవత్సరాలు దాటిన సర్కిల్ ఇన్స్పెక్టర్ల బదిలీ కి ప్రభుత్వం, పోలీస్ శాఖ శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా గోదావరిఖని ఎస్బైగా పెద్దపల్లి సుల్తానాబాద్ సిఐ గా పనిచేసిన ఇంద్రసేనారెడ్డిని గోదావరిఖని వన్ టౌన్ సిఐ గా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం తెలుస్తుంది.

## మీడియా అకాడమీ చైర్మన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని ఫిబ్రవరి 28 ( నినాదం న్యూస్ ):** ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమి తులైన శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మర్యాద౯పూర్వకంగా కలిసి శాలువా, పూల బొకేతో శు భాకాంక్షలు తెలపడం జరిగింది.

## వాణి సెకండరీ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



**రామగిరి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.. పాఠశాలలోని విద్యార్థులు క్విజ్, సైన్స్ ప్రయోగాలు మరియు సైన్స్ ఉపయోగాలు వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు. సార్ సివి రామన్ సైన్స్ లో రామన్ ఎఫెక్ట్స్ కనుగొన్న సందర్భంగా మనం దేశ మంతటా సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మ్ .ఏ ఖాయ్యూం, వైస్ ప్రిన్సిపల్ ప్రేమలత, పిఇటి. తిరుపతి, సైన్స్ టీచర్లు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్వాటర్ అలాట్ చేశారు... మరమ్మత్తులు మరిచారు

**రామగిరి ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** క్వాటర్ అలాట్ చేసిన అధికారులు మరమ్మత్తులు చేయడం మరిచి కార్మికుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆర్జీ -3 ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు నివాసనికి క్వాటార్లను కేటాయించి అధికారులు చేతులు దులుపుకున్నారనే అపవాదులు వెల్లువెత్తున్నాయి. క్వాటర్ సముదాయాల్లో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలను తాకుతున్నాయని, డ్రైనేజీ కాలువల్లో దుర్వాసన వెదజల్లుతూన్నయని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా క్వాటర్ కౌన్సిలింగ్ లో క్వాటర్ అల్లాట్మెంట్ లభించిన మరమ్మత్తులు చేయకుండా నిద్రవస్థలో విధులు నిర్వహిస్తున్న అధికారుల పనితనంతో కిరాయి గృహాల్లో తాలదాచుకుంటున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలన్నారు.

# క్రిమిసంహారక మందు తాగిన వ్యక్తిని కాపాడిన బ్లూ కోల్ట్ పోలీసులు

## బ్లూ కోల్ట్ పోలీసులను అభినందించిన ఎస్సై వంశీకృష్ణ



**జమ్మికుంట, ఫిబ్రవరి28( నినాదం న్యూస్):** క్రిమిసంహారక మందు తాగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వ్యక్తిని వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే బ్లూ కోల్ట్ పోలీసులు కాపాడారు.. సంఘటన వివరాలోలె కెళితే బుధవారం మధ్యాహ్నం సుమారు 2గంటలకి వీణవంక మండలంలోని బేతిగల్ గ్రామ శివారులో పొలాల్లో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి అపస్మారక స్థితి లో పడి ఉన్నాడని 100 కు ఫోన్ రాగానే, వెంటనే అప్రమత్తమైన బ్లూ కోల్ట్ పోలీసులు పిసి 971 పి.జయపాల్, హెూమ్ గార్డ్ హెచ్ జి 907 కిన్నెర సంపత్ లు 15 నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలం కి చేరుకొని, పురుగుల మందు త్రాగిన వ్యక్తిని కనుగొని పొలాల గట్ల నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరం పోలీస్ అధికారి జయపాల్ తన భుజాల మూసుకొని బేతిగల్ బస్టాండ్ కి తీసుకొని వచ్చారు..అనంతరం అక్కడ అతని వివరాలు అడుగగా మందు తగిన వ్యక్తి కుర్ర సురేష్ తండ్రి మల్లయ్య, 45సం. రాలు అని తెలుసుకొని అతని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటిలో చిన్న గొడవ జరిగిందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా చేసుకున్నట్లు ఉన్నదని చెప్పగా, వెంటనే ఆటో మాట్లాడి చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి కి పంపినట్లు తెలిపారు... సంఘటన వివరాలు తెలుసుకున్న వీణవంక ఎస్సై వంశీకృష్ణ బ్లూ కోల్ట్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు.. సకాలంలో స్పందించుట వలన ఒక నిండు ప్రాణాలు కాపాడే అదృష్టం మీకు దక్కిందని, రిస్క్ తీసుకొని రెండు కిలోమీటర్ల మేర వ్యక్తిని భుజస్కందాలపై మోసుకు వచ్చి ప్రాణాలను కాపాడాలని భవిష్యత్తులో మరిన్ని సాహసోపేతమైన పనులు చేసి సమాజానికి సేవ చేయాలని ప్రోత్సహించారు. అదే విధముగా చికిత్స పొందుతున్న కుర్ర సురేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు...

# ఘనంగా చైర్మన్ గంప వెంకటేష్ గుప్త జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 28 ( నినాదం న్యూస్)** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ మరియు ఆమనగల్లు, కడ్తాల్ మండలాల పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త జన్మదినం సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ సబ్ కౌంటర్ వద్ద జి వి జి, టీం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటిసి దశరథ్ నాయక్, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జోగు వీరయ్య %జుఖుం% వైస్ చైర్మన్ సత్యం టీమ్ జి వి జి అధ్యక్షులు ఎస్ ఎం శ్రీకాంత్, డైరెక్టర్లు రమేష్ బెల్లి వెంకటయ్య, సేవ్య నాయక్, పాండు టికులాల్, లక్ష్మణ్, గణేష్, మాజీ ఉప సర్పంచులు రామకృష్ణ, వినోద్, పాండు, రమణ, శీను, గోపాల్, మండలం బిఆర్ఎస్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ ఇర్షాద్, రమేష్, కృష్ణ, సురేష్, సతీష్, రామచంద్రయ్య, మహేశ్, అంజి, సాయి, ఉపేందర్, జగదీష్, సంతోష్, మహేష్, శివ ,రాజు,ఆర్యవైశ్య సంఘం నాయకులు రామకృష్ణ గుప్త, నరేంద్ర గుప్త, లక్ష్మణ్ గుప్త, వాసుదేవులు గుప్త, చంద్రయ్య, కిరణ్, శ్రీకాంత్, పి ఎ సి ఎస్, సి ఈ ఓ దేవేందర్, సిబ్బంది మహేష్ పద్మాకర్ మహిళలు కార్యకర్తలు ప్రజలు అభిమానులు తో కలిసి ఆయనతో కేక్ కట్ చేసి పంచారు, స్నేహితులు బంధువులు పూలు మాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సభ్యులు బంధువు మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేరు (టైలర్స్) డే



**అల్వాల్, ఫిబ్రవరి 28 (నినాదం న్యూస్):** మేరు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మేరు టైలర్స్ డే ఘనంగా నిర్వహిం చుకున్నారు. కార్యక్రమా నికి జోన్ -11 అల్వాల్ నుండి మేరు సంఘం సభ్యులు పాల్గొన్నారు. లోతుకుంట (అల్వాల్) లోని వారి కార్యాలయం నుండి ఆ యొక్క కార్యక్రమానికి అల్వాల్ సంఘ సభ్యులు బయలుదేరడం జరిగింది, ఈ కార్యక్రమానికి అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, కోశాధికారి బత్తుల కరణ్, ఉపాధ్యక్షులు రామగిరి గోపాల్ మంతెన సత్యనారాయణ, కార్యదర్శులు కీర్తి సుధాకర్, రాపర్తి కరుణాకర్, రామగిరి బిక్షపతి, కీర్తి రామకృష్ణ, ఓంకార్, కీర్తి రవి మంతెన సంతోష్, బొడ్డు శ్రీనివాస్ మునిగాల శ్రీనివాస్ తదితరులు హాజరైనారు.

# విద్యార్థులు చిన్నప్పటినుంచి ఓ లక్ష్యం పెట్టుకొని చదవాలి...

## చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ శరణ్య రెడ్డి




**చౌటుప్పల్ ఫిబ్రవరి 28( నినాదం న్యూస్):** విద్యార్థులు చిన్నప్పటినుంచే ఓ లక్ష్యంతో చదవాలని దీప్తి స్కూల్ యజమాన్యం చైర్మన్ శ్రీనివాస్, శరణ్య రెడ్డి అన్నారు. గురువారం సివి రామన్ కనుగొన్నటువంటి రామన్ ఎఫెక్ట్ ని జాతీయ సైన్స్ దినోత్సవం గా పాఠశాలలో సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రకరకాల ప్రాజెక్టులు నిర్వహించారు. అనంతరం యజమాన్యం మాట్లాడుతూ పిల్లలను అన్నిరంగంలో ప్రోత్సాహపరచడానికి దీప్తి హై స్కూల్ ముందుంటుందని తెలిపారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో విద్యార్థుల మెదడు చురుగ్గా పనిచేస్తుందని అన్నారు. కావున విద్యాతో పాటు పలు కార్యక్రమాలు చేపిస్తానే ఉత్సాహంగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో దీప్తి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అక్షిత, స్ఫూర్తి, వర్షిత, తనుశ్రీ, సంయుక్త, అనూష, సింధు, పల్లవి, నాన్సీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## మరో ముగ్గురి బిఆర్ఎస్

# నేతల అరెస్ట్ కి రంగం సిద్ధం ?

**గంగుల అనుచరుల లో గుబులు**

**గంగుల గ్యాంగ్లో టెన్షన్ టెన్షన్**

**పోలీసుల అదుపులో ఎడ్ల, తుల, కాశెట్టి**



**కరీంనగర్, ఫిబ్రవరి 28(నినాదం న్యూస్ ):** మాజీ మంత్రి గంగుల కమలాకర్ గ్యాంగ్ హై టెన్షన్లో ఉన్న ది. భూ దందాల కేసుల్లో ఇప్పటికే పలువురు బీఆ రఎస్ కార్పొరేటర్లు, నాయ కులు అరెస్ట్ అయ్యి జైలులో ఉన్నారు. తాజాగా గంగుల ముఖ్య అనుచరులు ఎడ్ల అశోక్, తుల బాలయ్య, కాశెట్టి శ్రీనివాస్ ను ఈ తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిపై భూ కబ్జాలు, నకిలీ డాక్యుమెంట్ల తయారీకి పాల్పడ్డట్టు ఆరో పణలు ఉన్నాయి. ఈ ము గ్గురు గత రాత్రి వీరు కరీం నగర్కు వచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు వీరిని అదుపులోకి తీసుకు నేందుకు వెళ్లారు. ఎడ్ల అశోక్ పారిపోయేందుకు ప్రయత్నించారని, పోలీసులు అప్రమత్తమై అదుపులోకి తీసుకున్నారని తెలుస్తున్నది. ఈ ముగ్గురిని విచారించి అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

## మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 28( నినాదం న్యూస్):** పట్టణ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో నోబెల్ పురస్కార గ్రహీత.సి.వి.రామన్ ను గుర్తు చేసుకుంటూ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ.. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన రంగాలలో ఉన్నత శిఖరాలు చేరుకునేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.